# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది 15.07.2018 ( ఆదివారం ఉదయం) వరకు

బులెటిన్ నెం . XXIX /55/2018 తేది: 10.07.2018

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు మరియు అక్కడక్కడ భారీ వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 25-34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19-25 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి వర్షాలు మరియు అక్కడక్కడ ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచానలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 26-32 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20-25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- ఇటీవల కురిసిన వర్షాలను ఉపయోగించుకొని మొక్కజొన్న, సజ్జ, ప్రత్తి, సోయాచిక్కుడు, మినుములు, పెసర పంటను విత్తడం పూర్తిచేసుకోవాలి.
- గత మూడు నాలుగు రోజులలో వర్షాల వలన నేలలో సరైన మోతాదులో తేమ ఉన్నందున 25-30 రోజుల మొక్కజొన్న పైరుకు పైపాటుగా ఎకరానికి 30-35 కి. యూరియా మరియు 10 కి. మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ను వేసుకోవలెను.
- గత మూడు నాలుగు రోజులలో వర్షాల వలన నేలలో సరైన మోతాదులో తేమ ఉన్నందున 15-20 రోజుల ప్రత్తి పైరుకు పైపాటుగా ఎకరానికి 10 కి. యూరియా, 50 కి. డి.ఎ.పి మరియు 10 కి. మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ను వేసుకోవలెను.
- బరువు నేలల్లో సోయా చిక్కుడును కందిలో అంతర పంటగా విత్తుకోవాలి.
- కంది పంటను ప్రత్తి మరియు మొక్కజొన్న పంటలలో అంతర పంటగా విత్తుకోవాలి.
- మొక్కజొన్న, సజ్జ, సోయాచిక్కుడు మొదలగు పంటలను బోదెలు మరియు సాళ్ళ పద్ధతిలో విత్తుకోవాలి.
- రైతులు తెలంగాణ సోన (RNR 15048) వరి విత్తనాన్ని జులై 10వ తేది నుండి నారుమడి పోసుకోవాలి.
- తేలిక పాటి నేలల్లో ప్రత్తి మరియు సోయాచిక్కుడును వర్షాధార పంటలుగా సాగు చేయరాదు.
- మధ్యకాలిక మరియు స్వల్పకాలిక వరి రకాలను కిలో విత్తనానికి 1 గ్రా. కార్బండజిం లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ మందును కలిపి విత్తన శుద్ధి చేసుకొని నారుమళ్ళు పోసుకోవలెను.
- వరి నారుమళ్ళలో కార్బోఫ్యూరాన్ 3 జి. గుళికలను 200 చ.మీ. నారుమడికి (2 గుంటలు) 800 గ్రా. లో చొప్పున నారు పీకే వారం రోజుల ముందు చల్లుకోవాలి.

- దోమపోటు ఉధృతి తగ్గించుటకు ప్రతి రెండు మీటర్లకు 20 సెం.మీ. కాలిబాటను వదులుకొని తూర్పు పడమర దిశలలో వరసలను ఉండే విధంగా వరినాట్లు వేసుకోవాలి.
- పెసర పంటలో కిలో విత్తనానికి 2.5 గ్రా. కార్బండజిమ్ మరియు 30గ్రా. కార్బోసల్ఫాన్ మందును కలిపి విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.

**కూరగాయలు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే సూచనలున్నాయి. నివారణకు ఫిప్రోనిల్ @ 2మి.లీ. లేదా థయోమిథాక్సిమ్ @ 0.3 గ్రా మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో టమాట, బెండ, వంగ పంటలలో ఆకుమచ్చ తెగులు సోకే సూచనలున్నాయి. నివారణకు, ప్రోపినేబ్ @ 2 గ్రా. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాట మరియు వంగ పంటలలో నారుకుళ్ళు తెగులు సోకే సూచనలున్నాయి. నివారణకు, కాపర్-ఆక్సి-క్లోరైడ్ @ 3 గ్రా. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాట, వంగ మరియు మిరప నారుమళ్ళు పోసుకోవాలి.
- నీటి వసతి గల ప్రాంతాలలో బెండ, చిక్కుడు మరియు తీగజాతి కూరగాయలను విత్తుకోవాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి) & అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**
**Agro Climate Research Centre(ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**
**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 15.07.2018 (Till Sunday morning)**

**BulletinNo.XXIX/55/2018** **Dt:10.07.2018**

During last three days light to moderate rains at most places and heavy rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 25-34$^0$C and 19-25$^0$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light rains at many places and light to moderate rains at isolated places may occur over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 26-32$^0$C and 20-25$^0$C, respectively.

## WEATHER BASED AGRO-ADVISORIES

- By making use of recent rains complete the sowings of crops like Maize, Bajra, Cotton, Soybean, Blackgram, Greengram etc.,
- By taking advantage of recent rains, top dress Urea @ 30-35 kg and 10 kg Muriate of Potash per acre for Maize for 25-30 days old crop.
- By taking advantage of recent rains, top dress Urea @ 10 kg, DAP @ 50 kg and Muriate of Potash @ 10 kg per acre for Cotton for 15-20 days old crop.
- Take up soybean as intercrop in Redgram in medium to heavy soils.
- Sow the Redgram as inter crop in Cotton or Maize.
- Sow the crops like Maize, Bajra, Soybean etc., in ridge and furrow method.
- The paddy nurseries for Telangana Sona (RNR 15048) rice can be taken up from 10$^{th}$ July.
- Do not sow Cotton and Soybean in light soils under rainfed conditions.
- Take up rice nurseries of medium and short duration varieties duly treating with Carbendazim @ 1 g or Mancozeb @ 2.5 g per kg of seed.
- Apply Carbofuran 3 G @ 800 g /200sq.m. (2 Guntas) to rice nurseries one week before pulling nursery.
- Take up transplanting of rice in East West direction with 20 cm alley ways at 2 m interval to minimize the incidence of BPH during crop season.
- Sow the Soybean after seed treatment with Carbendazim @ 2.5 g and Carbosulfan @ 30 g per kg of seed.

**Vegetables**

- The prevailing weather conditions are congenial for incidence of sucking pests in vegetables. To control, spray Fipronil @ 2ml or Thiomethoxim @ 0.3g per litre of water.
- Prevailing weather conditions are favorable for development of leaf spot disease in Bhendi, Tomato, Brinjal. To Control, spray Propineb @ 2g per liter of water.

- If Damping-off disease is noticed in Tomato, Brinjal, spray Copper-Oxy-Chloride @ 3g per liter of water.
- Take-up nursery sowing of Tomato, Brinjal and Chillies
- Take-up direct sowing of Gourds, Beans and Bhendi wherever irrigation facility is available.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC)**
**PJTSAU,Rajendranagar,Hyd-30.**